క్లుప్తంగా

నేడు మార్పు 58వ వర్ధంతి

మందస: రైతాంగ విప్లవ వైతాళికుడైన మార్పు పద్మనాభం 58వ వర్ధంతి కార్యక్రమాన్ని హరిపురంలో ఆదివారం నిర్వహిస్తున్నట్టు మార్పు మెమోరియల్ ట్రస్ట్, గ్రంథాలయం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మట్ట ఖగేశ్వరరావు, సన్నశెట్టి రాజశేఖర్ చెప్పారు. ఉదయం పది గంటలకు మార్పు గ్రంథాలయం ఆవరణలో జరిగే ఈ కార్యక్రమానికి పద్మనాభం ఆశయ సాధకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ

టెక్కలి: టెక్కలి మేజర్ పంచాయతీ పారిశుద్ధ్య, మంచినీటి సరఫరా కార్మికులకు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త టి.ఎస్.ఎన్.బాబ్జీ, సుగుణ దంపతులు శనివారం దుస్తులను అందజేశారు. తన తండ్రి, తాత జగన్నాథంమూర్తి, సూర్యనారాయణ మూర్తి జ్ఞాపకార్థం సంక్రాంతి సందర్భంగా 84 మంది కార్మికులకు దుస్తులను అందజేసినట్లు దాతలు తెలిపారు.

విధుల్లోకి 70 మంది అంగన్‌వాడీలు

కోటబొమ్మాళి: పట్టణంలోని ఐసీడీఎస్ పరిధిలో ఉన్న 40 అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన 70 మంది కార్యకర్తలు, ఆయాలు శనివారం నాటికి విధుల్లో చేరినట్లు ఐసీడీఎస్ పీవో చింతాడ హైమావతి తెలిపారు. ఆదివారం నాటికి మరికొంతమంది చేరేందుకు అవకాశం ఉందన్నారు.

సంక్రాంతి శోభ


మందస: కిటకిటలాడుతున్న మందస మార్కెట్

మందస: పల్లెగూటికి సంక్రాంతి సందడి వచ్చింది. మండల కేంద్రమైన మందసతో పాటు హరిపురం మార్కెట్లు జనంతో రద్దీగా మారగా.. వస్త్ర దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. కూరగాయల బజార్లు ఖాళీలేకుండా కనిపిస్తున్నాయి. గ్రామాల నుంచి వచ్చే ప్రజలు పండుగకి కావాల్సిన సరుకులు, వస్తువులు కొనుగోలు చేయడానికి హరిపురం, మందసలకు వస్తున్నారు. దీంతో దుకాణాలు, వస్త్రాలయాలు రద్దీగా ఉన్నాయి.ఆదివారం భోగి, సోమవారం సంక్రాంతి కావడంతో ప్రజలు తమకు కావాల్సినవన్నీ కొనుగోలు చేస్తున్నారు. ఈ ఏడాది అందరికీ మంచి జరుగుతుండడంతో ఈ ఏడాది రూ.కోట్లలో టర్నోవర్ జరుగుతుందని అంచనా వేస్తున్నారు.

కిటకిటలాడుతున్న ఆర్టీసీ బస్సులు

కాశీబుగ్గ: సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవడానికి వస్తున్నవారితో బస్సులు రద్దీగా మారాయి. పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలకు వస్తున్న బస్సులు శనివారం కిటకిటలాడాయి. పలాస ఆర్టీసీ డిపోలు ఉన్నటువంటి 80కు పైగా ఆర్టీసీ బస్సులు కిక్కిరిసి ప్రయాణాలు సాగించాయి. కాశీబుగ్గ మార్కెట్ కూడా రద్దీగా మారింది.

ఇచ్ఛాపురంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేద్దాం


అరకబద్ర గ్రామస్తులతో జెడ్పీటీసీ సభ్యురాలు నారాయణమ్మ, ఎంపీపీ పుష్ప

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేయడమే తమ లక్ష్యమని జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ అన్నారు. అరకబద్ర గ్రామ పంచాయతీలో శనివారం పర్యటించిన ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నివర్గాల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు ఇప్పటికే నిర్ణయానికి వచ్చారన్నారు. ఆమె వెంట ఎంపీపీ బోర పుష్ప, మండల పార్టీ కన్వీనర్ పాతిర్ల రాజశేఖరరెడ్డి, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, సర్పంచ్‌లు నీలాపు సారథిరెడ్డి, కారంగి త్రినాథ్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు సాడి కాంచన, రంగాల కృష్ణారెడ్డి, రాంపత్ని చిట్టిబాబు ఉన్నారు.

యువత రోల్‌మోడల్‌గా నిలవాలి

- సబ్ కలెక్టర్ నూరల్ కమార్

సంతబొమ్మాళి: భవిష్యత్ తరాలకు యువత రోల్ మోడల్‌గా నిలవాలని సబ్‌కలెక్టర్ నూరల్‌కమార్ పిలుపు నిచ్చారు. సంతబొమ్మాళి మండలం దండు గోపాలపురం గ్రంథలయ గ్రౌండ్ వద్ద శనివారం పూర్వ విద్యార్థులు నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకి గ్రామాల్లో క్రీడలపై ఆసక్తి తగ్గిపోతున్న తరుణంలో వీటిని ప్రోత్సహిస్తున్న పిడి నగిరిపెంట, రామన్న దంపతులకు కతజ్ఞతలు తెలియజేశారు. గంగారపు రమేష్ కుమార్ జ్ఞాపకార్థంతో పోటీలు నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థులను అభినందించారు. నాలుగు రోజులుగా జరుగుతున్న టోర్నీలో విన్నర్‌గా నిలిచిన పూండి సచిన్ స్పోర్ట్స్‌కు రూ. 10 వేలుతో పాటు ట్రోఫీ, ద్వితీయ స్థానంలో నిలిచిన టెక్కలి గ్రౌండ్ టీంకు రూ. 7 వేలు, ట్రోఫీని అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మార్పు అశోక్ చక్రవర్తి, తహసీల్దార్ జె.చలమయ్య, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోత మధుసూదనరావు, రమేష్‌కుమార్ కుటుంబసభ్యులు, యువత పాల్గొన్నారు.

మంత్రి సీదిరిని కలిసిన పిరియా విజయ, సాయిరాజ్


టెక్కలి: మంత్రి బొత్సకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పేరాడ తిలక్


కవిటి: మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న విజయ, సాయిరాజ్

కవిటి: రాష్ట్రంలో గడచిన నాలుగున్నరేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో ఇచ్ఛాపురంలో వైఎస్సార్‌సీపీ 'విజయ'బావుటా ఎగురవేయడానికి దోహదపడతాయని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆకాంక్షించారు. ఇచ్ఛాపురం నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్ పలాసలోని ఆయన నివాసంలో మంత్రిని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. అంతకుముందు బల్లిపుట్టుగలో పిరియా విజయ, సాయిరాజ్‌లను కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం, సోంపేట మండలాల వైఎస్సార్‌సీపీ శ్రేణులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

మంత్రి బొత్సను కలిసిన తిలక్

టెక్కలి: జిల్లా ఇన్‌చార్జి మంత్రి బొత్స సత్యనారాయణను వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ శనివారం విజయనగరంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ అధిష్టానవర్గం తిలక్‌ను ఇన్‌చార్జిగా ప్రకటించిన నేపథ్యంలో బొత్సను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

వైఎస్సార్‌సీపీదే శ్రీకాకుళం ఎంపీ స్థానం


తిలక్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న సర్పంచ్‌లు

వజ్రపుకొత్తూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాకుళం పార్లమెంట్ స్థానాన్ని వైఎస్సార్‌సీపీ గెలుచుకోవడం ఖాయమని ఉద్దానం ప్రాంత సర్పంచ్‌లు దున్న బాలరాజు, చింత రాజు, చింత హేమారావు, కర్ని శ్రీను అన్నారు. శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జిగా నియమితులైన పేరాడ తిలక్‌ను ఆయన స్వగ్రామం కణితివూరులో సర్పంచ్‌లు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. దేవునల్తాడ నుంచి వజ్రపుకొత్తూరు వరకు పార్టీ పరిస్థితి, బలాబలాలు, అనుసరించాల్సి వ్యూహాలు తదితర అంశాలపై తిలక్‌తో సర్పంచ్‌లు చర్చించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా మనమంతా పని చేయాలని, పార్టీ అభ్యర్థుల గెలుపు మన ముందున్న లక్ష్యమని ఈ సందర్భంగా తిలక్ సర్పంచ్‌లను ఉద్దేశించి మాట్లాడారు. అమలపాడు ఉప సర్పంచ్ కారాడ గిరి, కర్ని జోగారావు, డి.ఢిల్లీరావు ఉన్నారు.

విద్య, వ్యాపార కేంద్రంగా పలాస

- ప్రజలకు అందుబాటులో మౌలిక సదుపాయాలు


రాత్రి వేళ అహ్లాదకరంగా ఉన్న పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలోని కేటీరోడ్డు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ రెండు పంచాయతీలుగా ఉండేవి. అయితే 20 ఏళ్ల క్రితం మున్సిపాలిటీగా మారి అనతికాలంలోనే జిల్లా కేంద్రం శ్రీకాకుళంతో పోటీపడే పట్టణంగా మారింది. విద్య, వ్యాపార కేంద్రంగా విరాజిల్లుతోంది. పేరున్న విద్యాసంస్థలు ఇక్కడ ఉన్నాయి. వేల సంఖ్యలో విద్యార్థులు ఇక్కడ చదువుతూ వివిధ రంగాల్లో రాణిస్తున్నారు. అలాగే మెరుగైన వైద్య సేవలు అందించేలా పలు ఆస్పత్రులు ఇక్కడ ఏర్పాటైయ్యాయి. పెద్ద సిటీల్లో మాత్రమే అందుబాటులో ఉండే కార్పొరేట్‌స్థాయి వైద్యం ఇప్పుడు పలాసలో ఉన్న ఆస్పత్రుల్లో లభ్యమవుతోంది. పెద్దపెద్ద వస్త్రదుకాణాలు, బంగారు షాపులు, బహుళజాతి కంపెనీలకు చెందిన నిత్యావసర సరుకుల మార్టులు అధిక మొత్తంలో వెలశాయి. అలాగే పెద్ద నగరాలకు పరిమితమైన మరికొన్ని కార్పొరేట్ సంస్థలు పలాసలో తమ బ్రాంచిలను ఏర్పాటు చేయడానికి సన్నహాలు చేస్తున్నాయి. పలాస నుంచి కాశీబుగ్గ రోడ్డు విస్తరణతో విశాలమైన ప్రాంతంగా మారడంతో వ్యాపారాలకు అనువుగా ఉంది. జంట పట్టణాల్లో అన్ని రకాల సౌకర్యాలు లభిస్తుండటంతో పరిసర ప్రాంతాలకు చెందిన చాలామంది ఇక్కడకు వచ్చి నివసిస్తున్నారు. సినిమా థియేటర్లు, జిమ్‌లు, పార్కులు, బ్యూటీపార్లర్‌లు, బార్‌లు, రెస్టారెంట్‌లు, డిలాక్స్ లాడ్జీలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలతో పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ ఆకట్టుకుంటుంది.

మూడు దశాబ్దాలుగా 'కుంటికోట నారాయణ' హవా..

కాశీబుగ్గ: గడిచిన మూడు దశాబ్దాలుగా విద్యారంగంలో వినూతనమైన మార్పులు తీసుకొనస్తూ విద్యార్థుల ప్రగతికి నాంది పలుకుతున్న ఘనత మందస మండలంలోని 'కే నారాయణ కుంటుకోట' విద్యా సంస్థకే దక్కుతోంది. ఇక్కడ ఆరు నుంచి మూడు తరగతుల వరకు ఒలింపియాడ్, ఆరు నుంచి పది తరగతుల వరకు సంపూర్ణ ఐఐటీ, నీట్ ఫౌండేషన్ ప్రోగ్రాం అందిస్తున్నారన్నారు. మరెక్కడ లేని విధంగా 30 వరకు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తోంది సంస్థ యాజమాన్యం. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు సత్ప్రవర్తనలో మరిన్ని మార్పులు తీసుకొస్తుంది. అలాగే వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని ఉత్తములగా తీర్చదిద్దడం, అభివృద్ధి చెందడం కోసం ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్న ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది. మూడవ తరగతి నుంచి పౌష్టిక, నాణ్యమైన ఆహారంతో బాల బాలికలకు వేర్వేరుగా వసతి సదుపాయం ఇక్కడ ఉంది. ఈ సంస్థలో చదివిన చాలా మంది విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలు అధిరోహించారు.

ఉత్తమ ఫలితాల సాధనలో 'వివేకానంద-భారతి విద్యా సంస్థలు'


పేరాడ సోమేశ్వరరావు

వజ్రపుకొత్తూరు: వజ్రపుకొత్తూరు మండలంలోనే మొట్టమొదటి ప్రైవేటు పాఠశాలగా పేరొంది ఎంతో మందిని డాక్టర్‌లు, ఉపాధ్యాయులు, ఉన్నత ఉద్యోగులను సృష్టించి మంచి గుర్తింపు తెచ్చుకుంది పూండిలోని 'వివేకానంద-భారతి విద్యా సంస్థలు'. ఇక్కడ చదవితే చక్కటి ప్రతిభ కలిగి విద్యార్థులను సమాజాకి అందిస్తారనే పేరు ఈ సంస్థకు ఉంది. చక్కటి క్రమశిక్షణ, సువిశాలమైన తరగతి గదులు ఈ సంస్థ ప్రత్యేకత. డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ పేరాడ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్థ ఇటీవల కొన్ని విజయాలు సాధించింది.

- హుకుంపేట ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు.
- కణితివూరులో నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీల్లో ద్వితీయ స్థానం కైవశం చేసుకున్నారు.
- యువతరం సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించి విద్యార్థులు సత్కాచాటారు.
- ఏటా నిర్వహించే పదో తరగతి పరీక్షల్లో ఇక్కడ చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఆదర్శంగా నిలుస్తున్నారు.

విద్యా వనరుల కేంద్రంగా 'సాయివినీత్'

- కేజీ నుంచి గ్రాడ్యుయేషన్ వరకు ఉన్నత చదువులు
- పూండి ఉద్దానం ప్రాంతానికి తలమానికం
- వైద్యుల పర్యవేక్షణలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్


డాక్టర్ చాపర కోదండరావు, డాక్టర్ కె.లీల దంపతులు

వజ్రపుకొత్తూరు: పూండి ఉద్దానం ప్రాంతంలో విద్యావనరుల కేంద్రంగా సాయివినీత్ విద్యా సంస్థలు భాసిల్లుతున్నాయి. అత్యాధునిక భవన సదుపాయం, కేజీ నుంచి గ్రాడ్యుయేషన్ వరకు ఇక్కడే చదివే విధంగా విద్యార్థులకు అత్యాధునిక వసతులు ఉన్నాయి. పేదల వైద్యులుగా పేరుగాంచి పూండిలో స్థిరపడిన డాక్టర్ చాపర కోదండరావు, డాక్టర్ కె.లీల దంపతులు ఉద్దానం ప్రాంతంలో మహిళల అక్షరాస్యత శాతం పెంచడానికి చాపర మాధవరావు ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో సాయివినీత్ విద్యా సంస్థలను ప్రారంభించారు. ఇద్దరు వైద్యుల పర్యవేక్షణలో నిరుపేద విద్యార్థుల కు అతితక్కువ ఫీజుతో ఇక్కడ విద్యను అందించి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేస్తున్నారు. అనతి కాలంలోనే ఎన్నో విజయాలు సాధించారు. ఈ ప్రాంత విద్యావంతులు, విద్యార్థుల తల్లిదండ్రుల మన్నలు పొందారు.

ఇవీ సౌకర్యాలు..

సాయి వినీత్ విద్యా సంస్థలు సకల సౌకర్యాలకు నిలయమని చెప్పాలి. ప్రధానంగా సువిశాల ప్రా ంగణం, చిన్నారులకు ఆట స్థలం ఇక్కడ ప్రత్యేకత

- 3వ తరగతి నుంచి చదవుతున్న విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందిస్తునారు. నవోదయ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసి ఉచితంగా కోచింగ్ ఇస్తున్నారు.
- కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న స్కౌట్స్ అండ్ గైడ్స్‌ను సుశిక్షితులైన వారిచే నిర్వహిస్తున్నారు.
- డిజిటల్ క్లాస్‌రూంల ఏర్పాటు, ఏసీ తరగతి గదుల సౌకర్యం కల్పించారు. బాల బాలికలకు వేర్వేరుగా టాయ్‌లెట్స్ నిర్వహిస్తున్నారు.
- క్వాలిఫైడ్ ఉపాధ్యాయులచే బోధన, ఇంటర్ విద్యార్థులకు పీఈ, ఎంసెట్, ఐఐటీ, నీట్ ఓరియెంటెడ్ తరగతుల నిర్వహణతో పాటు డిగ్రీ విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధం చేసి ప్రతీ వారం పరీక్షల నిర్వహిస్తున్నారు.
- క్యాంపస్‌లోనే జాబ్ మేళా నిర్వహించి విద్యార్థులు ఎంచుకున్న రంగంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న సంస్థగా 'సాయివినీత్' నిలిచింది.
- హాస్టల్ వసతితోపాటు విశాలమైన డైనింగ్ హాల్ ఉంది.